

జనసంద్రంగా మారిన గుండిశెట్టిపల్లె హంద్రీ-నీవా కాలువ గట్టు

శాంతిపురం, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): కుప్పం నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక ఎట్టకేలకు తీరింది. కృష్ణమ్మ జలాలు బిరబిరా పరుగులు పెడుతూ వచ్చేశాయి. శనివారం రాత్రి రామకుప్పం మండలం కొంగాటం గ్రామానికి చేరుకున్న జలాలు.. ఆదివారం ఉదయానికి శాంతిపురం మండలం మఠం పంచాయతీలోకి ప్రవహించాయి. ఈ సందర్భంగా రైతులు, టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి, సంబరాలు చేసుకున్నారు. కొందరు జంతు బలులిచ్చారు. గుండిశెట్టిపల్లె వద్ద ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, పీఎంకే ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్‌బాబు జలహారతి ఇచ్చారు. గత ప్రభుత్వంలో జగన్.. సినిమా సెట్ వేసి కృష్ణా జలాలను కుప్పానికి ఇస్తున్నామని జగన్నాటకం ఆడారని గుర్తుచేశారు. ఇక ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కుప్పానికి కృష్ణమ్మను తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదన్నారు. సోమవారానికంతా పరమసముద్రం చెరువుకు కృష్ణా జలాలు చేరుతాయన్నారు. 30వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు.. పరమసముద్రం చెరువు సమీపంలో జలహారతి ఇస్తారన్నారు.



పుంగనూరు నియోజకవర్గంలో వందలాది టీడీపీ కార్యకర్తల కుటుంబాల కన్నీటికి కారణం పెద్దిరెడ్డి కుటుంబం. గతంలో చంద్రబాబుపై దాడి చేశారు. అక్రమ కేసులతో నాతో సహా ఎన్నో కుటుంబాలు 60 రోజులు అజ్ఞాతవాసంలో ఉన్నాయి. వందలాది కుటుంబాలను బెంగళూరు, పుదుచ్చేరి, తమిళనాడుకు తరిమేసినప్పుడు.. ఆయా కుంటుబాల్లోని కార్యకర్తల్లో నెలకొన్న బాధలు గుర్తుకు రాలేదా? ఇప్పుడు మిథున్‌రెడ్డి జైల్లో ఉంటే బాధపడడం ఏంటి? గత ఐదేళ్లలో పెద్దిరెడ్డి చేసిన పాపాలు అన్నీ ఇన్నీ కావు. అవే ఆయన్ను వెంటాడుతున్నాయి. ఇప్పటికైనా మారతాడనుకుంటే.. మారలేదు. క్రీడల్లో అవినీతికి పాల్పడిన వారెవరైనా, రోజా అయినా సరే జైలు ఊచలు లెక్కపెట్టాల్సిందే.

- తిరుపతిలో రాష్ట్రస్థాయి క్రీడాపోటీలను ప్రారంభించాక మీడియాతో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ఫిట్ ఇండియా.. ఫైట్ ఒబేసిటి



సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

ప్రతి ఒక్కరూ సైకిల్ తొక్కాలి. ఎక్సర్‌సైజ్ చేయాలి. 'ఫిట్ ఇండియా.. ఫైట్ ఒబేసిటి' నినాదాన్ని పోలీసులు అందిపుచ్చుకొని ఆదివారం తిరుపతిలో సైకిల్ ర్యాలీ చేపట్టారు. 'సన్‌డే విత్ సైకిల్' కార్యక్రమంలో భాగంగా పూర్ణకుంభం సర్కిల్ నుంచి నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వరకు సైకిల్ తొక్కారు. సమయ పాలన లేకుండా ఆహారం తీసుకోవడంతో పోలీసుల్లో ఎక్కువ మంది ఒబేసిటితో బాధపడుతున్నారని అదనపు ఎస్పీ రవి మనోహరాచ్చారి ఆందోళన వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని క్రైం అదనపు ఎస్పీ నాగభూషణరావు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు భక్తవత్సలం, శ్రీలత, చంద్రశేఖర్, సీఐలు ప్రకాష్, చిన్నగోవిందు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

- తిరుపతి(నేరవిభాగం), ఆంధ్రజ్యోతి

తిరుపతిలో 'సుందరకాండ'

వినాయక చవితి సందర్భంగా బుధవారం విడుదల కానున్న 'సుందరకాండ' సినిమా ప్రమోషన్స్ కోసం హీరో నారా రోహిత్, హీరోయిన్ వీర్తి, నిర్మాత సంతోష్ ఆదివారం తిరుపతికి వచ్చారు. అన్ని వర్గాలను ఆకట్టుకునేలా ఈ సినిమా తీర్చిదిద్దామని రోహిత్ అన్నారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని, ప్రతి హామీనీ సీఎం చంద్రబాబు నెరవేరుస్తున్నారని మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

- తిరుపతి అర్బన్, ఆంధ్రజ్యోతి





2న అమ్మవారి ఆలయ శుద్ధి

తిరుచానూరు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో సెప్టెంబరు 5 నుంచి మూడు రోజులపాటు పవిత్రోత్సవాలు జరగనున్నాయి. ఈ క్రమంలో 2వ తేదీన ఆలయశుద్ధి నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఊంజల్ సేవను టీటీడీ రద్దు చేసింది. ఇక, 4వ తేది సాయంత్రం పవిత్రోత్సవాలకు అంకురార్పణ నిర్వహించనున్నారు. 5న పవిత్ర ప్రతిష్ఠ, 6న పవిత్ర సమర్పణ, 7న మహాపూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి.



ట్రాన్స్‌పాండర్

ఆపదవేళ మత్స్యకారులకు భరోసా

- త్వరలోనే మరబోట్లకు అమర్చనున్న మత్స్యశాఖ అధికారులు

బతకుదెరువుకోసం వేటకెళ్లి.. ఒక్కోసారి నడిసంద్రంలో చిక్కుకుని.. దారీ తెన్నూ కానరాక ప్రాణాలపై ఆశలు వదులుకునే మత్స్యకారులకు భరోసాగా నిలవనుంది 'ట్రాన్స్‌పాండర్'. శాటిలైట్ ఆధారంగా పనిచేసే ఈ పరికరాలను ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద కేంద్రం రాష్ట్రాలకు ఇవ్వనుంది. జిల్లాలోని మరబోట్లకు వీటిని ఉచితంగా అమర్చేలా మత్స్యశాఖ చర్యలు చేపట్టింది.

- తిరుపతి(కలెక్టరేట్), ఆంధ్రజ్యోతి

మత్స్యకారులు అప్పుడప్పుడు అనుకోని ఇబ్బందుల్లో పడుతుంటారు. గమ్యం చేరడానికి ఆందోళన చెందుతుంటారు. అలాంటి వారి భద్రతను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ట్రాన్స్‌పాండర్ పరికరాలను అందుబాటులోకి తెచ్చింది. వైర్‌లెస్ టెక్నాలజీతో రూపొందించిన ఈ ట్రాన్స్‌పాండర్ శాటిలైట్ టెక్నాలజీ ఆధారంగా పనిచేస్తుంది. దీని ద్వారా సమాచారం ఇచ్చిపుచ్చుకోవచ్చు. సముద్రంలో ఎక్కడున్నా పనిచేస్తుంది. సోలారు ద్వారానూ సేవలందిస్తుంది. దీనిని జిల్లాలోని 1,030 ఓబీఎం బోట్లకు అమర్చేలా మత్స్యశాఖ చర్యలు చేపట్టింది. ఈ పరికరంతో షిప్పింగ్ హార్బర్‌లోని మత్స్యశాఖ అధికారులు, కోస్టుగార్డు, నేవీ అధికారులతో అనుసంధానం చేస్తారు. ఆ బోటు ఎంత దూరం వేటకు వెళ్లింది. ఏ హార్బర్‌కు దగ్గరగా ఉందనే సమాచారం మత్స్యశాఖలో రిజిస్టర్ అవుతుంది. తద్వారా ఆ బోటుకు ఏదైనా ప్రమాదం సంభవించినట్లు తెలిసినా, అది ఎక్కడుందో తెలియడం వల్ల వెంటనే కోస్టుగార్డులను పంపి రక్షణ చర్యలు చేపడతారు. ఇక, నబీ మిత్ర యాప్‌లోనూ దీనిని నిక్షిప్తం చేస్తారు. ఇందులో జీపీఎస్ అనుసంధానం అయి ఉంటుంది. నడిసంద్రంలో బోటు దెబ్బతిన్నా, మెడికల్ ఎమర్జెన్సీ, అగ్నిప్రమాదాలు సంభవించినా బజర్ నొక్కితే కోసుగార్డులను అప్రమత్తం చేస్తుంది. ఒకవేళ బోటు దేశ సరిహద్దు దాటినా సంబంధిత అధికారులకు తెలిసిపోతుంది. వెంటనే వారిని అప్రమత్తం చేయొచ్చు. తుఫాన్ సమయాల్లోనూ ఇది ఎంతో ఉపయోగపడుతుంది. వీటిని త్వరలోనే మత్స్యకారులకు అందించి, బోట్లకు అమర్చనున్నట్లు జిల్లామత్స్యశాఖ అధికారి రాజేష్ తెలిపారు.

తీరప్రాంతం:	75 కిలోమీటర్లు
తీర మండలాలు:	తడ, సూళ్లూరుపేట, కోట, వాకాడు, చిల్లకూరు
మత్స్యకార గ్రామాలు:	42
మత్స్యకారులు:	20 వేల మంది
వేటసాగించేవారు:	3,947మంది
వేటకు వెళ్లే బోట్లు:	1,030

మత్స్యకారులకు దిక్సూచిగా ట్రాన్స్‌పాండర్లు



జిల్లాలోని మరబోట్లకు వైర్‌లెస్ టెక్నాలజీ ట్రాన్స్‌పాండర్లను త్వరలో అమర్చుతాం. ఇవి మత్స్యకారులకు దిక్సూచిగా పనిచేస్తాయి. ఏడాది క్రితం కొంతమంది జాలర్లు నడిసముద్రంలో చిక్కుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి అతికష్టంమీద బోటుతో పాటు జాలర్లను రక్షించగలిగాం. ట్రాన్స్‌పాండర్ల వ్యవస్థ అందుబాటులో ఉండి ఉంటే సులభంగా రక్షించగలిగేవాళ్లం.

- వెంకటేశ్వర్, కలెక్టర్

స్పోర్ట్స్ సిటీగా తిరుపతి

30 ఎకరాల కేటాయింపు

'అమరావతి ఛాంపియన్‌షిప్' క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి



క్రీడాజ్యోతితో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, సినీనటుడు రోహిత్, శాప్ చైర్మన్ రవినాయుడు తదితరులు




మహిళల కబడ్డీ పోటీలు



హాకీ



బాస్కెట్ బాల్



వాలీబాల్

తిరుపతి/తిరుపతి (క్రీడలు), ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): తిరుపతిని స్పోర్ట్స్ సిటీగా మారుస్తాం. ఇప్పటికే స్పోర్ట్స్ సెంటర్‌కోసం దామినేడు దగ్గర 30 ఎకరాలు కేటాయించాం అని రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతిలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం 'అమరావతి ఛాంపియన్‌షిప్' రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను మంత్రి ప్రారంభించారు. డీఎస్సీలో అర్హత సాధించిన 18వేల మందిలో దాదాపు 450 మందికి క్రీడా కోటల్లో టీచర్ ఉద్యోగాలు దక్కాయని గుర్తుచేశారు. ఎక్కడా రాజీపడకుండా క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. తన తండ్రి (రామ్మూర్తి నాయుడు) ఆలిండియా కబడ్డీ చైర్మన్‌గా చేశారని, పెదనాన్న (చంద్రబాబు) స్పోర్ట్స్‌కు పెద్దపీట వేస్తుంటారని సినీ నటుడు నారా రోహిత్ అన్నారు. ఇక్కడి క్రీడాకారులు దేశానికి పతకాలు తీసుకొచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గతంలో స్పోర్ట్స్ డే అంటే ర్యాలీ చేసి, ఒకరిద్దరి ఆటగాళ్లకు సన్మానాలు చేసి ముగించేవారని శాప్ చైర్మన్ రవినాయుడు అన్నారు. ఈసారి మంత్రి చొరవతో అమరావతి చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే పోటీలకు దాదాపు 1,300 మంది క్రీడాకారులు వచ్చారని శాప్ ఎండీ గిరీషా అన్నారు. అమరావతి చాంపియన్‌షిప్‌ను రెగ్యులర్ ఈవెంట్‌గా మార్చేందుకు శాప్ తీర్మానం చేసిందన్నారు. గ్రామీణ క్రీడాకారులను వెలికితీయాలనే లక్ష్యంతో ఇలాంటి ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నారని కలెక్టర్ వెంకటేశ్వర్ చెప్పారు. తుడా చైర్మన్ దివాకర్‌రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, హస్తకళ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, క్రీడాకారిణి రజిని, డీఎస్‌సీవో శశిధర్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, టీడీపీ నాయకులు చల్లా బాబు, బీఎల్ సంజయ్, మహేష్ యాదవ్, మన్నెం శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



పరుగు పందెం

పోటా పోటీగా.. : మంత్రితో పాటు పలువురు అతిథులు డమ్మీ గన్‌పేల్చి అథ్లెటిక్స్‌ను ప్రారంభించారు. వివిధ వేదికలలో ఏర్పాటుచేసిన క్రీడలు సాయంత్రం వరకు కొనసాగాయి. ఎస్వీయూ మైదానంలో అథ్లెటిక్స్, ఖోఖో.. ఎస్వీయూ క్యాంపస్ గ్రౌండ్‌లో బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్, బాస్కెట్‌బాల్.. ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ క్యాంపస్ స్కూల్ గ్రౌండ్‌లో వాలీబాల్, ఆర్చరీ.. శ్రీనివాస క్రీడా సముదాయంలో కబడ్డీ, బ్యాడ్మింటన్.. ఎస్వీఆర్ట్స్ కాలేజీ మైదానంలో హాకీ పోటీలు జరిగాయి. ఎస్వీయూ ప్రాంతమంతా క్రీడాకారులతో కళకళలాడింది.

కోడిపందేలా స్థావరాలపై దాడి

- 30 ద్విచక్ర వాహనాలు, 11 కోడిపుంజులు, 12 కోడి కత్తులు స్వాధీనం




కోడికత్తులు




పరుగులు పెడుతున్న పందెంరాయుళ్లు

ఏర్పేడు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): ఏర్పేడు మండలం చిందేపల్లి, రాజులకండ్రిగ, మద్దిలేడు తదితర గ్రామాల్లో భారీస్థాయిలో కోడిపందేలు జరుగుతున్నాయి. పోలీసులకు అందిన సమాచారం మేరకు చిందేపల్లిలో జరుగుతున్న కోడిపందేల స్థావరాలపై ఆదివారం సాయంత్రం దాడి చేశారు. 30 ద్విచక్ర వాహనాలు, 29 మొబైల్ ఫోన్లు, 11 కోడి పుంజులను, 12 కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. కోడి పందెం ఆడుతున్న 25 మందిని అదుపులోకి తీసుకుని, రూ.61,116ను స్వాధీనం చేసుకున్నారు. ద్విచక్రవాహనాలను ట్రాక్టర్లలో ఏర్పేడు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాలు, కోడిపుంజులు

ఏనుగుల దాడిలో వరి పైరు ధ్వంసం



భాకరాపేట, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): చిన్నగొట్టిగల్లు మండలం ఎగువూరు పంచాయతీ బుగ్గలవారిపల్లెకు చెందిన రైతు రెడ్డప్పతో పాటు మరికొందరికి చెందిన వరి పైరును శనివారం రాత్రి ఏనుగులు ధ్వంసం చేశాయి. అనంతరం సమీపంలోని మడిచేనువంక అటవీ ప్రాంతంలోకి వెళ్లాయని అటవీశాఖాధికారులు తెలిపారు.ఆదివారం రాత్రి పూజారివాండ్లపల్లె, పాలమాకులపల్లె, పాళెం గ్రామాలవైపు వచ్చే అవకాశం ఉందని, రైతులెవరూ ఒంటరిగా రాత్రి పూట వెళ్లరాదని సూచించారు. తెల్లని దుస్తులు ధరించి అటవీ ప్రాంతంలో తిరగరాదని హెచ్చరించారు.

నయన మనోహరం భరతనాట్యం



తిరుచానూరు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): శిల్పారామంలో ఆదివారం జరిగిన కళాకారుల నృత్య ప్రదర్శన మంత్రముగ్ధ మనోహరంగా సాగింది. వారాంతపు సెలవు పురస్కరించుకుని అభినయకృష్ణ భరతనాట్య సంస్థ(చెన్నై) కళాకారులు రక్షిత, ధన్య, సాయిజనా, దియా, కావ్య, ఆర్నా, విస్నీ, జయంతి, వెస్సీకా, అక్షర, లితికా, మురళీకృష్ణన్ తదితరులు పుష్పాంజలి, గణపతి గౌతువం, ఆడం చిదంబరం, మూషిక,జగత్ జాలు, తిరుపుగజ్, అలరిప్పు వంటి గీతాలకు నృత్య ప్రదర్శన చేశారు. కళాకారులకు ఏవో సూర్యతేజ జ్ఞాపికలు అందించి అభినందించారు.

30న 'స్త్రీ శక్తి'సభను విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న సుధారెడ్డి

తిరుచానూరు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): స్త్రీశక్తి విజయోత్సవ సభను జయప్రదం చేద్దామని ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి సుధా రెడ్డి పిలుపునిచ్చారు. రఘునాథ్‌రిసార్ట్స్‌లోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఆత్మీయ సమావేశం జరిగింది. పలువురు మహిళలు సుధారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీశక్తి పథకం అమలులో భాగంగా ఈ నెల 30న చంద్రగిరి వ్యవసాయ మార్కెట్‌కమిటీ యార్డులో విజయోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని మహిళలకు పిలుపునిచ్చారు.

శ్రీవారి సేవలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ



ఆలయం ఎదుట కుటుంబ సమేతంగా పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు

తిరుమల, ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): విద్య, మహిళలు, పిల్లలు, యువత, క్రీడా పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆదివారం తిరుమల శ్రీవారిని దర్శించుకుంది. కమిటీ సభ్యులు దర్శన్‌సింగ్, హెమాంగ్ జోషి కుటుంబ సభ్యులతో కలిసి ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఆలయంలోకి వెళ్లి శ్రీవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి లడ్డూప్రసాదాలు అందజేశారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక ఆదివారం శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో మూలవిరాట్టును దర్శించుకున్నారు. ఈ మేరకు జస్టిస్‌కు ఆలయ అధికారులు లడ్డూప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కూడా శ్రీవారిని దర్శించుకున్నారు.

సాఫ్ట్‌వేర్ సంస్థ ద్వారా ఉద్యోగావకాశాలు

● మాడిసన్ కామన్ కౌన్సిల్ కమిషనర్ బద్రి



పూర్వ విద్యార్థులతో లంకెళ్ళ బద్రి

చంద్రగిరి, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సహకరిస్తే మొదటి దశలోనే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి వెయ్యి మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తానని అమెరికాలోని విస్కాన్ స్టేట్ మాడిసన్ కామన్ కౌన్సిల్ కమిషనర్ లంకెళ్ళ బద్రి తెలిపారు. చంద్రగిరికి చెందిన టీడీపీ నాయకురాలు లంకెళ్ళ లలిత, శ్రీరాములు దంపతుల కుమారుడు బద్రి ఈఏడాది ఏప్రిల్ లో విస్కాన్ స్టేట్‌లో మాడిసన్ డిస్ట్రిక్-7 ఆల్డర్ పర్సన్‌గా ఎన్నికైన విషయం విదితమే. చంద్రగిరిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1992లో పదోతరగతి చదివిన ఈయనను ఆదివారం ఇక్కడి పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బద్రి మాట్లాడుతూ స్వగ్రామానికి తనవంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం సహకరిస్తే చంద్రగిరి నియోజకవర్గంలో సాఫ్ట్‌వేర్ కంపెనీ పెట్టి మొదటి దశలోనే వెయ్యిమందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తానన్నారు. బద్రి తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ కలయిక



రాధాకృష్ణయ్యను సన్మానిస్తున్న సీసీ రాయల్

రామచంద్రాపురం, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికకు కేకే వీపురం ఉన్నత పాఠశాల ఆదివారం వేదిక అయింది. ఈ పాఠశాలలో 1973-78 చదివిన పూర్వ విద్యార్థులు 50ఏళ్ల తరువాత కలుసుకున్నారు. అప్పటి సంగతులను గుర్తుచేసుకున్నారు. నాటి గురువులు రాధాకృష్ణ, శ్రీనివాసులను సన్మానించారు. కార్యక్రమంలో కస్తూర్బాగాంధీ కేంద్ర ట్రస్టుచైర్మన్ డాక్టర్ సీసీరాయల్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కోశాధికారి డాక్టర్ రెడ్డెప్ప గురువులను సన్మానించి వారికి జ్ఞాపికలను అందజేశారు.

చలో విశాఖ విజయవంతం చేద్దాం..



మాట్లాడుతున్న దేవర మనోహర్

చంద్రగిరి, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): చలో విశాఖ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చంద్రగిరి జనసేన పార్టీ ఇన్‌చార్జ్ దేవర మనోహర్ పిలుపునిచ్చారు. ఆదివారం చంద్రగిరిలో పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలో ఈనెల 30న జరిగే కార్యక్రమంలో పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పాల్గొని దిశానిర్దేశం చేస్తారన్నారు. సభకు నియోజకవర్గం నుండి భారీ స్థాయిలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్నివీర్ పరీక్షల్లో ఎస్వీ డిఫెన్స్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో చైర్మన్ శేషారెడ్డి, అధ్యాపకులు

తిరుపతిరూరల్, ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): తాటితోపులోని ఎస్వీ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు అగ్నివీర్ ఆర్మీరిక్రూట్‌మెంట్ రాతపరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ చాటారని సంస్థ చైర్మన్ డాక్టర్ బి.శేషారెడ్డి పేర్కొన్నారు. తమ విద్యార్థులు 159మంది అర్హత సాధించారని తెలిపారు. రాత పరీక్షలో అర్హత సాధించిన ఇతర విద్యార్థులకు ఉచితంగా ఫిజికల్ ట్రైనింగ్ ఇస్తున్నామన్నారు. దీన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతిభచాటిన విద్యార్థులను అభినందించారు.

వెటర్నరీ వర్సిటీలో క్రీడాపోటీలు



షటిల్ బ్యాడ్మింటన్ ఆడుతున్న విద్యార్థులు

తిరుపతిరూరల్, ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): ఎస్వీవెటర్నరీ వర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం ఉద్యోగులు, విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించారు. విద్యార్థులకు షటిల్ బ్యాడ్మింటన్, ఉద్యోగులకు టేబుల్ టెన్నిస్ పోటీలు నిర్వహించారు. ప్రతిభచాటిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కళాశాల అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ జగపతిరామయ్య ప్రతిభచాటిన వారిని అభినందించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ప్రొఫెసర్ జయచంద్ర పాల్గొన్నారు.

చంద్రగిరి

శ్రీవారి సర్వదర్శనానికి 8 గంటలు

తిరుమల,ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): వేంకటేశ్వర స్వామి దర్శనానికి 8 గంటల సమయం పడుతోంది. ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్-2లో 11 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్-1లో 4 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు. శుక్రవారం హుండీ ఆదాయం రూ.3.93 కోట్లు లభించింది. శనివారం శ్రీవారిని 83,858 మంది భక్తులు దర్శించుకున్నారు. 26,034 మంది తలనీలాలు సమర్పించుకున్నారు.

నేడు వరాహస్వామి జయంతి

తిరుమల, ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): తిరుమలలో సోమవారం వరాహస్వామి జయంతి జరుగనుంది. ఇందులో భాగంగా స్వామి ఆలయంలో ఉదయం కలశ స్థాపన, కలశ పూజ, పుణ్యాహవచనం చేస్తారు. తర్వాత పంచామృతంతో వేదోక్తంగా మూలవర్లకు ఏకాంతంగా అభిషేకం నిర్వహిస్తారు. ఆగమశాస్త్రం ప్రకారం టీటీడీ ఏటా వరాహస్వామి జయంతి నిర్వహిస్తోంది. స్థల పురాణం ప్రకారం తిరుమలలో తొలి పూజ, తొలినివేదన వరాహస్వామికే చేస్తారు. భక్తులు వరాహస్వామిని దర్శించాక శ్రీవారి ఆలయంలో అడుగు పెట్టడం ఆనవాయితీ. మహావిష్ణువు లోకకల్యాణం కోసం వరాహస్వామి అవతారమెత్తి హిరణ్యాక్షుడ్ని సంహరించి భూదేవిని రక్షించినట్టు ఐతిహ్యం.

నానితో ప్రశాంతిరెడ్డి భేటీ



తిరుచానూరు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): నెల్లూరు జిల్లా కొవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదివారం రఘునాథ రిసార్ట్స్‌లోని ఎమ్మెల్యే పులివర్తి నానికి నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా వారు అభివృద్ధికి సంబంధించి పలు విషయాలపై మాట్లాడారు. ఆమెను నాని దంపతులు సన్మానించారు.

ఆటో స్కూటర్ ఢీ: ఇద్దరికి గాయాలు

రామచంద్రాపురం, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): తిరుపతి-పచ్చికాపల్లం ప్రధాన రహదారి వేలాయుధంరెడ్డినగర్ వద్ద ఆటో స్కూటర్ ఢీకొనడంతో ఇద్దరికి గాయాలు అయ్యాయి. ఆదివారం ఏర్పేడు మండలం పాపానాయుడుపేటకు చెందిన బి.మోహన్, శ్యామ్ రామచంద్రాపురం నుంచి స్కూటర్‌పై తిరుపతి వైపు బయలుదేరారు. అదే సమయంలో వేమారెడ్డినగర్‌కు చెందిన కుమారస్వామి తన ఆటోను వేలాయుధంరెడ్డినగర్‌వైపు తిప్పాడు. దీంతో స్కూటర్ ఆటోను ఢీకొంది. ప్రమాదంలో శ్యామ్, మోహన్‌కు గాయాలయ్యాయి. వీరిని తిరుపతి తరలించారు.

మొక్కలు నాటిన ఏకవీర ఫౌండేషన్ సభ్యులు

రామచంద్రాపురం, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి):బాదూరు బోదగుట్ట అడవిలో ఏకవీర ఫౌండేషన్ సభ్యులు ఆదివారం పలు రకాల మొక్కలను నాటారు. వీటిని సంరక్షిస్తామని సభ్యులు తెలిపారు. అడవులు అంతరించిపోతుండటంతో పర్యావరణం కోసం మొక్కలు నాటుతున్నామని వారు చెప్పారు. ఏడాది క్రితం తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రోన్ సాయంతో విత్తనాలు చల్లడంతో బాగా పెరిగాయన్నారు. శివ, ప్రవీణ్, గంగాధర్, వెంకటేష్, సాయి, సదా, హరి పాల్గొన్నారు.

ఎమరాల్డ్స్ విద్యార్థుల ప్రతిభ



తిరుపతి(విద్య), ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): కోయంబత్తూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ సంస్థ నిర్వహించిన కాస్మోస్-2కే25 ఈవెంట్‌లో తిరుపతికి చెందిన ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ పతిభ చాటారని అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.మునిరత్నం పేర్కొన్నారు. బిజినెస్‌ప్లాన్ విభాగంలో జశ్వంత్, శ్రీజ ప్రథమస్థానం, దీపక్‌చౌదరి, ఆశిష్ ద్వితీయస్థానం, బిజినెస్‌క్విజ్‌లో జశ్వంత్‌గౌరీ, పవన్‌కుమార్ ప్రథమ, యశ్వంత్, సాయికౌశిక్ తృతీయ, పవర్‌పాయింట్‌లో వైష్ణవి, చందన తృతీయస్థానాలు కైవసం చేసుకున్నారని. విద్యార్థులను డైరెక్టర్లు గిరిధర్, విశ్వనాథ్ అభినందించారు. ఫ్యాకల్టీ జాషువా, భానుకిరణ్, కోఆర్డినేటర్ గురవయ్య పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం



మాట్లాడుతున్న స్వరూపానందగిరి స్వామి

తిరుపతిరూరల్, ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): పుదిపట్లలోని రామకృష్ణ సేవాసమాజం వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. భక్తసమ్మేళనం నిర్వహించి, మహాత్ముల ప్రవచనాలు చేశారు. ఈ సందర్భంగా వశిష్టాశ్రమ పీఠాధిపతి స్వరూపానందగిరి స్వామి మాట్లాడుతూ ప్రజల్లో భక్తిభావం, సేవాతత్పరత పెంచేందుకు చేస్తున్న కృషిని అభినందించారు. రామకృష్ణమిషన్ కార్యదర్శి(తిరుపతి) సుకృతానందమహరాజ్, జయగోపాలానంద మహరాజ్, సత్యప్రసాద్ రాయ్, సమాజం అధ్యక్ష, కార్యదర్శులు పి.భాస్కర్‌రావు, కె.రామకృష్ణ, వైస్‌ప్రెసిడెంట్ వి.సుధాకర్‌రెడ్డి, కోశాధికారి జి.సుబ్బరాయులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

వెంకయ్యస్వామి ఆరాధనోత్సవం

పిచ్చాటూరు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో ఆదివారం వెంకయ్య స్వామి ఆరాధన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. రాత్రి పలు భజన బృందాల ఆధ్వర్యంలో కోలాటాలు, పండరి భజనలు నిర్వహించారు.

ఖాళీస్థలాల్లో కదలని నీటితో అవస్థలు



గాంధీపురం పంచాయతీ ధనలక్ష్మినగర్‌లో వర్షపునీటి నిల్వ

తిరుపతిరూరల్, ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): రూరల్ మండలంలోని పలు పంచాయతీల్లో ఇటీవల వర్షాలకు నివాసాల మధ్య ఖాళీస్థలాల్లో రోజుల తరబడి నీరు నిలిచిపోయింది. నిల్వ నీరు వల్ల దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంది. అనారోగ్యాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. సాయంత్రమైతే ఇంటి కిటికీలు, తలుపులు మూసుకుని ఉంటున్నామని ఆవేదన చెందుతున్నారు. దీనికితోడు ఖాళీస్థలంలో వ్యర్థాలు పడేస్తున్నారు. గాంధీపురం పంచాయతీ ధనలక్ష్మినగర్ కలశం భవన సమీప ఖాళీస్థలంలో రోజులతరబడి నీరునిల్వచేరుతోంది. ఇది ముందుకు పారేందుకు వీలులేని పరిస్థితి. సమీపంలోని వాటర్‌ట్యాంక్ వద్ద చెత్త పడేస్తున్నారు. అవిలాల ముఖద్వారంలోని ఖాళీస్థలంలోనూ ఇదే పరిస్థిది. పంచాయతీ అధికారులు స్పందించి దోమల నియంత్రణకు ఫాగింగ్ చేయడం, వీధుల్లో బ్లీచింగ్ చల్లడం వంటివి చేయాలని వారు కోరుతున్నారు.

జీజేసీ బోధనేతర ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక



నాన్ టీచింగ్‌సంఘ కార్యవర్గ ప్రతినిధులు

తిరుపతిరూరల్, ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల బోధనేతర ఉద్యోగులసంఘ నూతన కార్యవర్గాన్ని ఎంఆర్‌పల్లెలోని యూత్‌హాస్టల్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా కందాటి విశ్వేశ్వర్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడుగా అబ్దుల్ నజీర్, కార్యదర్శిగా పి.మాధవ్‌నివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మునిశంకర్‌రెడి, మహిళా కార్యదర్శిగా శిరీష, కోశాధికారిగా టి.సాయితేజ, ఉపాధ్యక్షులుగా కె.చరణ్‌కుమార్, ప్రతాప్‌గాంధీ, టి.మంజునాథ్, కె.లక్ష్మీనారాయణ, సంయుక్తకార్యదర్శులుగా పి.ప్రసాద్, ఎం.రాజశేఖర్‌రెడ్డి, వై.మనోజ్‌రెడ్డి, బీవీ రాఘదీప్తిలను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. కాగా ఎన్నికల అధికారిగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల అధ్యాపకుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వి.రవి, జిల్లా పరిశీలకులుగా జీజేఎల్ఏ జిల్లా అధ్యక్షుడు రాజనాల వ్యవహరించారు. ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి, జీజేసీ ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.గోపాల్‌రెడ్డి హాజరయ్యారు. పలువురు అభినందించారు. ● ఇంటర్మీడియట్ విద్య(జీజేసీ) జేఏసీ చైర్మన్‌గా ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వి.రవి, కోచైర్మన్‌గా ప్రిన్సిపాళ్ల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ మురళీకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా బి.మాధవరావు, కె.విశ్వేశ్వర్‌రెడ్డిలను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ నేత

భాకరాపేట, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): తిరుపతి వచ్చిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ఆదివారం చిన్నగొట్టిగల్లు బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కిశోర్ రాయల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారని కిశోర్‌రాయల్ తెలిపారు.

భక్తిపారవశ్యం హరికథా గానం

తిరుపతి(కల్చరల్), ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి) : తిరుపతి రామచంద్ర పుష్కరిణిలోని కళాక్షేత్రంలో ఆదివారం సాయంత్రం జరిగిన హరికథా గానం ఆకట్టుకుంది.. టీటీడీ హిందూధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పి.వరలక్ష్మి హరికథను వినిపించారు. ఈ హరికథా గానం భక్తిపారవశ్యం నింపింది. వయోలిన్‌తో చంద్రప్రసాద్, మృదంగంతో వి.సుబ్రమణ్యం సహకరించారు. ప్రోగ్రాం అసిస్టెంట్ జె.పద్మ పర్యవేక్షించారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ అప్పారావు

తిరుపతి(కల్చరల్), ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి) : రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎస్వీ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ అప్పారావు అన్నారు. స్థానిక హరేరామ హరేకృష్ణ రోడ్డులోని బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రక్తదాన శిబిరాల ద్వారా లక్ష యూనిట్ల రక్తం సేకరించాలనే సంకల్పం గొప్పదని తెలిపారు. రక్తదాన అవశ్యకతను వివరించారు. స్విమ్స్ వైద్యులు డాక్టర్ సురేష్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కమాండెంట్ డీకేఎస్‌రాజు, ఎస్టీఆర్ బ్లడ్ బ్యాంకు తిరుపతి ఇన్‌చార్జి జోత్స్న బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధి బీకే రాధ మాట్లాడారు. అనంతరం పలువురు రక్తదానం చేశారు. వారికి ఎస్టీఆర్ బ్లడ్ బ్యాంకు తరఫున సర్టిఫికెట్లు అందించారు.

దయాకర్‌రెడ్డికి ఘన స్వాగతం

తిరుపతి(ఉపాధ్యాయనగర్), ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డికి తిరుపతి 24వ డివిజన్‌లో ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రెండవసారి నియమితులైన తర్వాత మొదటిసారిగా 24వ డివిజన్‌లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు, కార్యకర్తలు, ఆయనకు హారతులిచ్చి, స్వాగతం పలికారు.

పల్లెవెలుగు కోసం పడిగాపులు



పల్లె వెలుగు బస్టాండు వద్ద ఆటోలు

తిరుపతి(ఆర్టీసీ), ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ సెంట్రల్ బస్టాండులో పల్లెవెలుగు బస్సుల కోసం ప్రయాణికులు పడిగాపులు కాయాల్సి వస్తోంది. బస్టాండులో పాపానాయుడుపేట, రేణిగుంట, ఎయిర్‌పోర్టు, అప్పలాయగుంట, కార్వేటినగరం, పళ్లిపట్టు, దేవళంపేట తదితర గ్రామాలకు వెళ్లే బస్సుల కోసం ప్రత్యేక స్టాపులు కేటాయించారు. అయితే బస్సులు సమయం లేకుండా నడుస్తుండటంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఒక్కోసారి గంటల తరబడి ప్లాట్‌ఫామ్స్ వద్ద నిరీక్షించాల్సి వస్తోంది. ఇదేఅదనుగా భావించిన ఆటోవాలాలు బస్టాండులోకి చొరబడి మరీ ప్రయాణికులను ఎక్కించుకుని పోతున్నారు. ఆర్టీసీ కంట్రోలర్లుగాని, సెక్యూరిటీ వారు గాని అటు వైపు చూడక పోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్సులను సకాలంలో నడపడమే గాక ఆటోవాలాల ఆగడాలను అడ్డుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నేడు ట్యాక్స్ సెమినార్

తిరుపతి(ఎమ్మార్‌పల్లె), ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): స్థానిక హోటల్ ఉదయ్ ఇంటర్నేషనల్‌లో ఒకరోజు ట్యాక్స్ సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఏపీటీపీసీఏ, టీడీ టీపీసీఏ, టీటీపీసీఏ అసోసియేషన్ల నాయకులు తెలిపారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ తోటి ప్రాక్టీషనర్స్‌కు చట్టాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి 400 మందికి పైగా సభ్యులు పాల్గొంటారన్నారు.

మంత్రికి స్వాగతం



జనార్దన్‌రెడ్డిని సత్కరిస్తున్న అధికారులు

తిరుపతి(కలెక్టరేట్), ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదివారం తిరుపతికి వచ్చారు. ఆయనకు తాజ్‌హోటల్ వద్ద ఆర్‌అండ్‌బీశాఖ అధికారులు స్వాగతం పలికి, సత్కరించారు. డీఈలు శ్రీనివాసులు, శైలజ పాల్గొన్నారు.

డీఎస్సీలో పేదింట వరించిన విజయం

సత్యవేడు, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో మండలంలోని కొత్తమారికుప్పం పంచాయతీ నీలితొట్టి కండ్రిగకు చెందిన ఎస్.విజయ్ రెండు పోస్టులకు అర్హత సాధించాడు. మునికృష్ణయ్య, కుమారి దంపతుల కుమారుడు విజయ్... స్కూల్ అసిస్టెంట్ తెలుగు విభాగంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రథమ ర్యాంకుతో పాటు, టీజీటీ (తెలుగు) జోన్ - 4 విభాగంలో 4వ ర్యాంకు సాధించాడు. తెలుగు భాష మీద ఉన్న మక్కువతో ఎస్వీ ఓరియంటల్ కళాశాలలో బీఏఎల్ (తెలుగు), ప్రీ డిగ్రీ, డిగ్రీ కోర్సుల్లో ఐదు సంవత్సరాల విద్యను అభ్యసించాడు. ఎల్‌పీసెట్ 2020 ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 11వ ర్యాంకు సాధించి కుప్పం ద్రవిడ యూనివర్శిటీలో పండిట్ ట్రైనింగ్ పూర్తి చేశాడు. 2024లో నిర్వహించిన టెట్ (తెలుగు)లో 129/150 మార్కులు సాధించి జిల్లా స్థాయి మొదటి ర్యాంకు సాధించాడు.

శ్రీకాళహస్తీశ్వరుడి సేవలో ఏపీ హైకోర్టు జడ్జి



దర్శనానంతరం జడ్జి లక్ష్మణరావు

శ్రీకాళహస్తి, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుడిని ఆదివారం ఏపీ హైకోర్టు జడ్జి జస్టిస్ లక్ష్మణరావు కుటుంబ సమేతంగా, రామేశ్వరం ఎమ్మెల్యే ఖాదర్ బాషా అలియాస్ ముత్తు రామలింగన్ వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేదపండితులు వారిని మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద ఆశీర్వదించి స్వామిఅమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరం కాబోదు: కేంద్రమంత్రి

తిరుపతి(ఉపాధ్యాయనగర్), ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరం కాబోదని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ చెప్పారు. తిరుపతిలో టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి వెళుతున్న కేంద్రమంత్రులు శ్రీనివాసవర్మ, కిషన్‌రెడ్డిని విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేస్తున్నారా అని విలేకరులు అడిగారు. ఈ సమయంలో రాజకీయాలు మాట్లాడనని కిషన్‌రెడ్డి చెప్పగా.. శ్రీనివాసవర్మ మాత్రం ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటుపరం చేయకూడదదే కేంద్రప్రభుత్వం రూ.11,500 కోట్లు కేటాయించిందన్నారు. ఇది చూస్తూ కూడా ప్రైవేటుపరం చేస్తున్నారని మీరెలా అడుగుతారని ప్రశ్నించారు.

టీటీడీపై దుష్ప్రచారం తగునా భూమన: మంత్రి

తిరుపతి(క్రీడలు), ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): రెండు పర్యాయాలు చైర్మన్‌గా పనిచేసిన కరుణాకర్‌రెడ్డికి.. టీటీడీపై దుష్ప్రచారం చేయడం తగునా అని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ప్రశ్నించారు. తిరుపతిలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'దేవదేవుడు కొలువుదీరిన తిరుమలక్షేత్రంపై నీచమైన రాజకీయాలు చేయడం సిగ్గుచేటు. వేంకటేశ్వర స్వామిపై నీకు భక్తి వుంటే ఇప్పటికైనా నీచమైన వ్యాఖ్యలు మానుకో. మా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పక్కదారి పట్టించడానికి వైసీపీలో టాపిక్స్ లేవు. అందుకని మంత్రి తప్పుచేశాడని, తిరుమలలో పొరపాట్లు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు' అని మంత్రి విమర్శించారు.

జల్సాల దొంగ

● జీతం చాలక బైకుల దొంగతనం'

● పోలీసులకు పట్టుబడ్డ నిందితుడు

● 53 ద్విచక్రవాహనాల స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలను పరిశీలిస్తున్న ఎస్పీ

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): జల్సాలకు అలవాటు పడ్డాడు. చెడు అలవాట్లకు బానిసయ్యాడు. సులభ్ కాంప్లెక్సులో వచ్చే జీతం చాలకపోవడంతో దొంగతనాలకు అలవాటు పడ్డాడు ముత్తుగారి కుమార్. చివరకు అరెస్టయ్యాడు. ఈ వివరాలను ఎస్పీ హర్షవర్ధనరాజు ఆదివారం మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన ప్రకారం.. తిరుచానూరులోని కొత్తవీధికి చెందిన కుమార్ సులభ సంపాదనకు బైకుల దొంగతనాలకు అలవాటు పడ్డాడు. రోడ్లపై ఆపిన వాటిని.. తాళాలు వేసి గేట్లు ముందు ఉంచిన ద్విచక్ర వాహనాలను తన వద్ద తాళాలతో తీసి దొంగలించే వాడు. తిరుచానూరు, తిరుపతి రూరల్, చంద్రగిరి, తిరుపతి ఈస్ట్, శ్రీకాళహస్తి వన్, టూటౌన్, స్టేషన్ల పరిధిలో దాదాపు 53 ద్విచక్ర వాహనాలు దొంగలించాడు. అలా.. తిరుచానూరుకు చెందిన వి.చంద్రశేఖర్ తన ద్విచక్ర వాహనాన్ని రోడ్డుపై ఆపి వెళ్లారు. కాసేపటికి కనిపించక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుచానూరు పోలీసులు కేసు నమోదు చేశారు. క్రైం అదనపు ఎస్పీ నాగభూషణరావు పర్యవేక్షణలో చంద్రగిరి డీఎస్పీ ప్రసాద్, సీఐ సునిల్‌కుమార్, ఎస్ఐలు జగన్నాథ రెడ్డి, అరుణ, సాయినాధ్ చౌదరి, క్రైం పార్టీ సిబ్బంది నిందితుడి కోసం పలు ప్రాంతాల్లో గాలించారు. రేణిగుంట-చంద్రగిరి బైపాస్ రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితుడిని పట్టుకుని అరెస్టు చేశారు. 53 బైకులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేస్తామని ఎస్పీ చెప్పారు.

1.2ఎకరాల్లో మంగళం శ్మశానవాటిక



సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

తిరుపతి అర్బన్, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): 1.2 ఎకరాల్లో న్యూమంగళం పంచాయతీలో శ్మశానం ఏర్పాటుకు రెవెన్యూ అధికారులు ఉత్తర్వులిచ్చారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు సర్వేయర్ రమేష్, వీఆర్వో సతీష్, గ్రామస్థుల సమక్షంలో ఆదివారం శ్మశాన స్థలాన్ని సర్వే చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ న్యూమంగళం పంచాయతీ అధ్యక్షుడు వేమూరు గోపాల్‌యాదవ్, గ్రామస్థులు బాబుయాదవ్, మురుగారెడ్డి, గోవిందరాజులు, మహేష్, గురవయ్య పెరుమాలురెడ్డి, నాగార్జున పాల్గొన్నారు.

చదరంగంలో ప్రతిభ



బహుమతులు అందుకుంటున్న క్రీడాకారులు

తిరుపతి(క్రీడలు), ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): స్థానిక యూత్ హాస్టల్లో ఆదివారం జరిగిన జిల్లా రాపిడ్ అండ్ బ్లీజ్ పోటీలలో నగరానికి చెందిన బాలబాలికలు ప్రతిభ కనబరిచారు. రాపిడ్ విభాగంలో వి.త్రిపురాంబిక, వి.గురువర్షిణి, బ్లీజ్ విభాగంలో వి.త్రిపురాంబిక, చేతన్‌విగ్నేష్ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. వచ్చేనెల 13, 14 తేదీల్లో నంద్యాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. అతిథి డాక్టర్ కె.సుబ్బరాజు వారికి బహుమతులు ప్రదానం చేశారు. చెస్ అసోసియేషన్ కార్యదర్శి హెచ్.శ్రీనివాససూరి, అర్బిటర్లు వి.బాలాజీ చౌదరి, వెంకటఅనిల్, సునీత, ఆదినారాయణ అభినందించారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న సీఐ శ్రీనివాసులు

తిరుపతి (నేర విభాగం), ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని ఎరువుల దుకాణాల్లో ఆదివారం ఈస్ట్ పోలీసులు తనిఖీలు చేశారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రపూర్ణ, సీఐ శ్రీనివాసులు, సిబ్బందితో కలసి దుకాణాల్లోని యూరియా, నానో యూరియాను పరిశీలించారు. డిమాండ్‌కు అనుగుణంగా స్టాక్ ఉంచుకోవాలని ఆదేశించారు. స్టాకు రిజిస్టర్లకు, విక్రయాలకు మధ్య తేడాలు కనిపించలేదని సీఐ చెప్పారు.

సూర్యఘర్ రుణాల నిబంధనలు సడలించాలి

తిరుపతి(కల్చరల్), ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి) : పీఎం సూర్యఘర్ రుణాల మంజూరులో నిబంధనలు సడలించాలని ఓమాక్స్ సోలార్ సొల్యూషన్ కంపెనీ ఎండీ బండి శేఖర్, విజయ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. సిబిల్ స్కోర్‌ను ప్రమాణికంగా తీసుకోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రుణాలు చెల్లించే శక్తి ఉన్నా పొందలేని పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి అందరికీ ఈ పథకం దరిచేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇంగ్లిష్‌పై పట్టు పెంచుకోవాలి



మాట్లాడుతున్న రామేశ్వర్‌గౌడ్

తిరుపతి (కలెక్టరేట్), ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): ఫౌండేషన్ లిటరసీ, న్యూమరసీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు తిరుచానూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఇంగ్లిష్ పరిజ్ఞానంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. విల్ టు కెన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లిష్ సంస్థ డైరెక్టర్ రామేశ్వర్‌గౌడ్ ఇంగ్లిష్ స్కిల్స్‌పై శిక్షణ ఇచ్చారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో కేవీఎస్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని తరగతుల విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియంలో బోధించడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. సమగ్రశిక్ష తిరుపతి అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గౌరీశంకరరావు, సెక్టోరియల్ అధికారులు సారధి, చంద్రశేఖర్‌నాయుడు, హెచ్‌ఎం మురళి పాల్గొన్నారు.

పింఛన్ల సాధనకు తరలిరండి

తిరుపతి(ఆటోనగర్), ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు రద్దు చేసిన పింఛన్లు సాధించుకోవడానికి కలెక్టరేట్ వద్ద సోమవారం నిర్వహించే ధర్నాకు తరలిరావాలని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక అధ్యక్షుడు శ్రీనివాసులు కోరారు. తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జాతీయ వికలాంగుల హక్కుల వేదిక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి దివ్యాంగుల పింఛన్‌ను 50 శాతం రద్దు చేయడం అన్యాయమన్నారు. గత ప్రభుత్వం అనర్హులకు ఇచ్చిందన్న సాకుతో అర్హులను అన్యాయం చేయడాన్ని వేదిక సహించదన్నారు. ఈ ధర్నాకు జిల్లాలోని వికలాంగులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ ఆందోళనకు సీపీఎం మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి.నాగరాజు ప్రకటించారు. ఈ సమావేశంలో నాయకులు సాయిలక్ష్మి, గురుప్రసాద్, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

మండపాల విద్యుత్ కనెక్షన్ల కోసం హెల్ప్‌డెస్క్

తిరుపతి(ఆటోనగర్), ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): తిరుపతి విద్యుత్ టౌన్ డివిజన్ పరిధిలో వినాయక మండపాలకు అవసరమైన విద్యుత్ సరఫరా కోసం ఇందిరా మైదానంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని టౌన్ ఈఈ వి.చంద్రశేఖరరావు తెలిపారు. 250 వాట్స్ వినియోగించేవారు రూ.500, 500 వాట్స్ వినియోగించేవారు, రూ.వెయ్యి, వెయ్యి వాట్స్ వినియోగించేవారు రూ.1,500 చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

● తిరుపతి రూరల్ డివిజన్ పరిధిలో మండపాల నిర్వాహకులు ఆయా సెక్షన్ల పరిధిలో ఏఈలను సంప్రదించాలని రూరల్ డివిజన్ ఈఈ చిన్న రెడ్డెప్ప తెలిపారు.

మలబార్‌లో సరికొత్త రత్నాభరణాల ప్రదర్శన

తిరుపతి అర్బన్, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్‌లో మహిళలను ఆకర్షించేసరికొత్త రత్నాభరణాలు ప్రదర్శిస్తున్నట్లు షోరూమ్ హెడ్ రిజీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏరెండు రత్నాలు ఒకేలా ఉండవు.. ఏ ఇద్దరు మహిళలు ఒకేలా ఉండరు అనే ఆలోచనతో రూపొందించిన ఈ ప్రదర్శన వచ్చే నెల 7వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. అన్ని రకాల రత్నాభరణాలు, అన్కట్ వజ్రాలపై మేకింగ్ ఛార్జీలలో 25శాతం ప్రత్యేక తగ్గింపు లభిస్తుందని, నగరవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రిమాండ్ ఖైదీ మృతి

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో రిమాండ్ ఖైదీ మృతి చెందాడు. వెస్ట్ సీఐ మురళీమోహన్ వివరాల మేరకు.. నెల్లూరు మైపాడు రోడ్డులో కాపురముంటున్న షేక్ కాలేషా (64) ఒక హత్య కేసులో నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా శిక్ష అనుభవిస్తున్నాడు. కొంతకాలంగా అనారోగ్యం బారిన పడ్డాడు. చికిత్స నిమిత్తం అతన్ని తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. వెస్ట్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

నేడు 960 వినాయక విగ్రహాల పంపిణీకి ఏర్పాట్లు

తిరుపతి, ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): జాతీయ టూరిజం మాజీ బోర్డు డైరెక్టర్ సురేంద్రకుమార్‌రెడ్డి తిరుపతి, శ్రీకాళహస్తి, వెంకటగిరి నియోజకవర్గాల్లోని పల్లెల్లో ముందుగా పేర్లు నమోదు చేసుకున్న వారికి మంగళం బొమ్మల క్వార్టర్స్ వద్ద సోమవారం 960 పెద్ద వినాయక విగ్రహాల పంపిణీకి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 నుంచి వెయ్యి విగ్రహాలు ఇచ్చే శక్తిని స్వామి అనుగ్రహించారన్నారు. 6 నుంచి 12 అడుగుల వరకు సిద్ధమైన విగ్రహాలు వినాయక చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అవసరమైన గ్రామాలకు అందజేస్తుంటానన్నారు.

ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్యానికి ప్రాధాన్యం



ట్రాఫిక్ మొబైల్ గొడుగులను ప్రారంభిస్తున్న ఎస్పీ హర్షవర్ధనరాజు

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎస్పీ హర్షవర్ధన రాజు పేర్కొన్నారు. పోలీసు పరేడ్ గ్రౌండులో ఆదివారం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ మొబైల్ గొడుగులను ఆయన ప్రారంభించారు. నడిరోడ్లపై నిలబడి ఎండ, వాన, దుమ్ము, ధూళితో అనారోగ్యం పాలవుతున్న ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తనపల్లి, ఆర్సీపురం జంక్షన్, వార్త క్రాస్, మ్యాంగో మార్కెట్, గరుడ సర్కిల్ తదితర 20 ప్రాంతాల్లో ఈ మొబైల్ గొడుగులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రామకృష్ణమాచారి, ప్రసాద్, సీఐలు సంజీవ్‌కుమార్, భాస్కరనాయక్, సుబ్బరామిరెడ్డి, ఎస్ఐలు విజయలక్ష్మి, బాలాజీ పాల్గొన్నారు.

సికింద్రాబాద్-తిరుపతి మధ్య 8 ప్రత్యేక రైళ్లు

తిరుపతి(సెంట్రల్), ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ సందర్భంగా సికింద్రాబాద్-తిరుపతి మధ్య 8 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నామని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో ఎ.శ్రీధర్ తెలిపారు. డోన్, కడప మార్గంలో రాక పోకలు సాగిస్తాయని పేర్కొన్నారు. సికింద్రాబాదులో సెప్టెంబరు 4వ తేదీ నుంచి ప్రతి గురువారమూ ప్రత్యేక రైలు(07009) బయలుదేరి కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్డు, గద్వాల్, కర్నూల్‌సిటీ, డోన్, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, ఒంటిమిట్ట, రాజంపేట, రేణిగుంట స్టేషన్ల మీదుగా తిరుపతికి మరుపటి రోజు చేరుకుంటుంది. తిరుపతిలో సెప్టెంబరు 5వ తేదీ బయలుదేరి వచ్చిన మార్గంలో ప్రయాణిస్తూ మరుసటి రోజు సికింద్రాబాదుకు చేరుకుంటుంది. ఇలా సెప్టెంబరు 26 తేదీ వరకు రాకపోకలు సాగిస్తాయని తెలిపారు. ఫస్ట్, సెకండ్, థర్డ్ ఏసీలతోపాటు సెకండ్ స్లీపర్, సాధారణ కోచ్‌లు ఉంటాయని పేర్కొన్నారు.

ఐక్యతతో సమస్యల పరిష్కారం



సమావేశంలో మాట్లాడుతున్న టి.చంద్రశేఖర్

తిరుపతి (ఆటోనగర్), ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్యత, ఓర్పు, నేర్పు అవసరమని సదరన్ డిస్కం విశ్రాంత సీఎండీ పి.గోపాల్‌రెడ్డి, అసోసియేషన్ డిస్కం అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. పాత తిరుచానూరు రోడ్డులోని డీఈ కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం రిటైర్డ్ విద్యుత్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు జీఓల గురించి అధ్యయనం చేయాలన్నారు. సంస్థ నుంచి రావాల్సిన వాటిని ఐకమత్యంతో సాధించుకోవాలన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి వేణుగోపాల్ అయ్యర్ మాట్లాడుతూ జిల్లాల వారీగా సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి అనుసరించాల్సిన మార్గాల గురించి వివరించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభావతి, కోశాధికారి బాలకృష్ణ పాల్గొన్నారు.

హిందువులకు ముఖ్యమైన పండుగ

వినాయక చవితి



నిమజ్జన కమిటీ కార్యాలయంలో పూజ చేస్తున్న మంత్రి శ్రీనివాసవర్మ

తిరుపతి(జీవకోన), ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): హిందువులకు ముఖ్యమైన పండుగ వినాయకచవితి అని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. ఆదివారం తిరుపతికి వచ్చిన ఆయన నిమజ్జన కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ ఆహ్వానం మేరకు కమిటీ కార్యాలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి మాట్లాడుతూ వినాయకుడిని పూజిస్తే పనులు విజయవంతంగా జరుగుతాయనే నమ్మకం ఉందన్నారు.

అరుణమ్మకు ఘన నివాళి

● భానుప్రకాష్‌రెడ్డి కుటుంబానికి కేంద్ర మంత్రుల పరామర్శ

తిరుపతి(ఉపాధ్యాయనగర్), ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యుడు, బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి తల్లి అరుణమ్మ దశ దినకర్మ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ హాజరయ్యారు. అరుణమ్మకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. భానుప్రకాష్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి పల్లి రాంప్రసాద్‌రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్ వెంకటేశ్వర్, టీటీడీ ఈవో శ్యామలరావు, మాజీ చైర్మన్ కనుమూరి బాపిరాజు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, తెలంగాణ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, శాప్ చైర్మన్ రవినాయుడు, తుడా చైర్మన్ దివాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కమిటీ చైర్‌పర్సన్ సుగుణమ్మ, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ హరిప్రసాద్, శ్రీసిటీ చైర్మన్ రవిసన్నారెడ్డి, తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ హాజరై నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

బాలల నవలల ఆవిష్కరణ



తిరుపతి(కల్చరల్), ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి) : యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో ఆదివారం తానా బహుమతి పొందిన బాలల నవలలను ఆవిష్కరించారు. తానా అంతర్జాతీయ సాహిత్య సంస్థ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మంచి పుస్తకాల బాలల నవలల పోటీలలో యుగంధర్ రచించిన జాను అను నేను - నా స్నేహితురాళ్లు, ఆర్సీ కృష్ణస్వామి రాజు రచించిన మునికిష్టడి మానిక్యం నవలలు బహుమతులను పొందాయి. ఈ పుస్తకాలను శ్రీవెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి ఆవిష్కరించారు. జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ అధ్యక్ష, కార్యదర్శులు జేసీ రమణ, జేసీ రాఘవేంద్ర, జేసీ సోనికాదాగే, ప్రముఖ సాహితీవేత్తలు జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, ఆకుల మల్లేశ్వరరావు, డాక్టర్ గంగిశెట్టి శివకుమార్, డాక్టర్ వీఆర్ రాసాని, కొత్వాల అమరేంద్ర, జిల్లెల బాలాజీ, తోట వెంకటేశ్వర్లు, నెమిలేటి కిట్టన్న, మన్నవ గంగాధర్ ప్రసాద్, మల్లారపు నాగార్జున, కేవీ మేఘనాథ్‌రెడ్డి, పల్లిపట్టు నాగరాజు, డాక్టర్ యువశ్రీ, డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, సురేంద్ర దొడ్డ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల మెరుగుకు చర్యలు తీసుకోండి



తెలుగు మహిళా నేత మట్టం శ్రావణికి సమస్యలు వివరిస్తున్న స్థానికులు

గూడూరు, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెన్నూరు గ్రామంలో గల రామలింగయ్య కాలనీలోని జగనన్న లేఅవుట్‌లో మౌలిక వసతుల మెరుగుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. ఆదివారం రామలింగయ్య కాలనీ వాసులు తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణికి వినతిపత్రం అందజేసి తమ సమస్యలను వివరించారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ కాలువలు సక్రమంగా లేకపోవడంతో అవస్థలు పడుతున్నామన్నారు. వర్షాకాలం రోడ్డు బురదమయంగా మారడంతో ఇబ్బందులు తప్పడంలేదన్నారు. మట్టం శ్రావణి మాట్లాడుతూ కాలనీ వాసుల సమస్యలను ఎమ్మెల్యే సునీల్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లి వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తామన్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న సీఐ శేఖర్‌బాబు

గూడూరు, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని ఒకటో పట్టణ సీఐ శేఖర్‌బాబు, రెండో పట్టణ సీఐ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పోలీస్ స్టేషన్లల్లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐలు మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో నిబంధనల ప్రకారం నడుచుకోవాలని గొడవలకు దిగడం వంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదన్నారు.

ఓబీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి



రాజ్యాంగపరిరక్షణ యాత్రలో చింతా మోహన్, నాయకులు

గూడూరు, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): దేశ జనాభాలో 50 శాతం ఉన్న ఓబీసీలకు రాజకీయ రిజర్వేన్లు కల్పించాలని మాజీ ఎంపీ చింతా మోహన్ అన్నారు. ఆదివారం ఎస్సీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించారు. స్థానిక టవర్‌క్లాక్ సెంటర్ వద్ద ఆయన మాట్లాడుతూ దళిత విభజన దురదృష్టకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న ఈ నిర్ణయం దేశానికే మంచిదికాదన్నారు. ప్రైవేట్ రంగంలో ఎస్సీలకు రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. అనంతరం స్థానిక టవర్‌క్లాక్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అశోక్‌బాబు, చెన్నకేశవులు, సుదర్శన్, శ్రీనివాసరావు, ప్రతాప్, చిట్టిబాబు, హరి, ప్రశాంత్, కోటేశ్వరరావు, వేణు, రమణయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



సర్టిఫికెట్లు అందుకున్న రక్తదాతలు

గూడూరు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): రక్తదానం ప్రాణదానంతో సమానమని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ నిర్వాహకురాలు వాణి అన్నారు. ఆదివారం విశ్వబంధుత్వ దినోత్సవం సందర్భంగా స్థానిక బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవచ్చునన్నారు. విశ్వబంధుత్వ దినోత్సవం సందర్భంగా దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఆరికట్ల మస్తాన్ నాయుడు, లోకేశ్, రఘునాధరెడ్డి, గురునాధం, రామచంద్రయ్య, శ్రీనివాసులురెడ్డి, శైలజ, రత్నమ్మ, లత తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాససత్రం సముద్రతీరంలో డ్రోన్ వ్యూ



శ్రీనివాససత్రం బీచ్‌లో డ్రోన్ వ్యూ నిర్వహిస్తున్న ఎస్‌ఐ, పోలీసులు

కోట, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): కోట మండలం శ్రీనివాససత్రం సముద్ర తీరంలో ఆదివారం పోలీసులు డ్రోన్ వ్యూ నిర్వహించారు. ఇక్కడ బీచ్‌లో ఉమ్మడి నెల్లూరు, తిరుపతి జిల్లాలోని పలు మండలాల నుంచి వినాయక విగ్రహాలను తీసుకొచ్చి నిమజ్జనం చేస్తారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు ఎస్‌ఐ పవన్ ఆధ్వర్యంలో పోలీసులు శ్రీనివాససత్రం బీచ్, ఐల్యాండ్, కృష్ణపట్నం పోర్టుకు వెళ్లే సముద్ర మార్గ ప్రాంతాల్లో డ్రోన్‌తో వ్యూ నిర్వహించారు.

శ్రీవారి సేవలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

తిరుమల, ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): విద్య, మహిళలు, పిల్లలు, యువత, క్రీడా పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆదివారం తిరుమల శ్రీవారిని దర్శించుకుంది. కమిటీ సభ్యులు దర్శన్‌సింగ్, హెమాంగ్ జోషి కుటుంబ సభ్యులతో కలిసి ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఆలయంలోకి వెళ్లి శ్రీవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి లడ్డూప్రసాదాలు అందజేశారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక ఆదివారం శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో మూలవిరాట్టును దర్శించుకున్నారు.



ఆలయం ఎదుట పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు

రెండు బైక్‌ల ఢీ: యువకుడి మృతి

పెళ్లకూరు, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిల్లకూరు గ్రామం వద్ద రెండు బైక్‌లు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసుల సమాచారం మేరకు... చిల్లకూరు వడ్డిపాలెం గ్రామానికి చెందిన చెమర్తి కృష్ణయ్య(30) బైక్‌పై నాయుడుపేటకు వెళ్లి తిరిగి స్వగ్రామానికి బయలుదేరాడు. చిల్లకూరు అండర్‌పాస్ సమీపంలో ఎదురుగా మరో బైక్‌లో వస్తున్న చీరా రోశయ్య ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో కృష్ణయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. రోశయ్య తలకు తీవ్ర గాయలయ్యాయి. సమాచారం అందుకున్న రైటర్ తిరుపతయ్య ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అలాగే మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడు కృష్ణయ్యకు భార్య మోహనమ్మ, కుమార్తెలు చంద్రలేఖ, ప్రవీణ, కుమారుడు శ్రీనాథ్ ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




కృష్ణయ్య(ఫైల్‌ఫొటో), గాయపడిన రోశయ్య




డంపింగ్ యార్డులో చెత్తను బయో మైనింగ్ చేస్తున్న యంత్రాలు - శుద్ధి చేసిన బయో సాయిల్

మూడు దశాబ్దాల సమస్య పరిష్కారం

బయో మైనింగ్ ద్వారా వ్యర్థాల శుద్ధి ● కొణ్ణంబట్టులో డంపింగ్ యార్డుకు పది ఎకరాల కేటాయింపు

సూళ్లూరుపేట, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట ప్రజలను పట్టి పీడిస్తున్న సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. మూడు దశాబ్దాలుగా వెంటాడున్న సమస్యను కూటమి ప్రభుత్వం పరిష్కరించేందుకు చర్యలు చేపట్టింది. సూళ్లూరుపేట పట్టణంలో నడిబొడ్డున జాతీయ రహదారి పక్కనే హోలీక్రాస్ సమీపంలో కాళంగి నదిని ఆనుకొని డంపింగ్ యార్డు ఉంది. పట్టణంలో ఉత్పత్తి అయ్యే 21 మెట్రిక్ టన్నుల చెత్త, ఇతర వ్యర్థాలన్నింటినీ మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులు డంపింగ్ యార్డుకు తరలిస్తారు. 1994 నుంచి ఉత్పత్తి అయిన చెత్తతో దాదాపు 38 వేల మెట్రిక్ టన్నులు వ్యర్థాలు పేరుకుపోయాయి. అప్పుడప్పుడు చెత్తలో మంటలు వ్యాపించి పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. డంపింగ్ యార్డు నుంచి వచ్చే దుర్వాసనతో ప్రజలు పలు రకాల వ్యాధుల బారినపడేవారు. కాళంగి నదీలోకి వ్యర్థాలు జారడంతో నదీ ప్రాంగణమంతా కాలుష్య కోరల్లో చిక్కుకొంది. ఈ సమస్యను పరిష్కరించాలని అనేకసార్లు ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం కొలువుదీరాక రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీల్లోని డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తను శుద్ధిచేసి ఎరువుల తయారు చేసేందుకు ఏజెన్సీలకు అప్పగించారు. దీంతో సూళ్లూరుపేటలో మూడు దశాబ్దాల సమస్యకు పరిష్కారం లభించింది. గుట్టలుగుట్టలుగా ఉన్న చెత్తను బయో మైనింగ్ ద్వారా బయో సాయిల్, భవన నిర్మాణ, మండే స్వభావం కలిగిన వ్యర్థాలను వేరు చేస్తున్నారు. ఇందులో ఆర్‌డీఎఫ్‌ను పవర్ జనరేషన్ కంపెనీలకు, బయో సాయిల్‌ను లోతట్టు పల్లపు ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇప్పటికే దాదాపు 29 వేల మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధి చేశారు. సెప్టెంబరు నెలాఖరులోగా డంపింగ్ యార్డులో చెత్తను శుద్ధిచేసి అక్కడ ఆహ్లాదకర వాతావరణంలో పార్కు ఏర్పాటు చేసేందుకు మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

పట్టణానికి దూరంగా డంపింగ్ యార్డు

పట్టణానికి పది కిలోమీటర్ల దూరంలో శ్రీకాళహస్తికి వెళ్లే రోడ్డు పక్కనే కొణ్ణంబట్టు రెవెన్యూ పరిధిలో సర్వే నెంబరు 131లో 10 ఎకరాల భూమిని డంపింగ్ యార్డుకు కేటాయించారు. ఈ భూమికి సంబంధించిన పొజిషన్ సర్టిఫికెట్‌ను రెవెన్యూ అధికారులు మున్సిపాలిటీకి అందజేశారు. ఇకపై పట్టణంలో ఉత్పత్తి అయ్యే చెత్తను కొణ్ణంబట్టు వద్ద కేటాయించిన స్థలంలో డంపింగ్ యార్డుకు తరలించనున్నారు.

మూఢనమ్మకాలను పారదోలడంలో జేవీవీ కీలకపాత్ర

గూడూరు, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): సమాజంలో మూఢ నమ్మకాలను పారదోలి, సైన్స్‌పట్ల అవగాహన పెంచడంలో జనవిజ్ఞానవేదిక కీలకపాత్ర పోషిస్తోందని మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేవీవీ దేశవ్యాప్తంగా శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందించడం, సామాజిక చైతన్యాన్ని తీసుకురావడంలో ప్రధాన భూమిక పోషిస్తోందన్నారు. సమాజంలోని మూఢనమ్మకాలను పారదోలేందుకు, విద్యార్థుల్లో సైన్స్‌పట్ల అవగాహన పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా గుర్తించి ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వేగూరు రాజేంద్రప్రసాద్, రామ్మోహన్‌రావు, శర్మ, ఇబ్రహీం, శ్రీనివాసాచారి, నాగరాజు, చెంచునారాయణ, సుమన్‌రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం

నేటి నుంచి స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ

పెళ్లకూరు, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలో సోమవారం నుంచి స్మార్ట్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు డిప్యూటీ తహసీల్దారు యువరాజ్ తెలిపారు. 13 గ్రామ సచివాలయ పరిధిలో 10250 స్మార్ట్ కార్డులను సచివాలయ ఉద్యోగులు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేస్తారని, ఈ ప్రక్రియ నాలుగు విడతల్లో జరుగుతుందన్నారు.

వాకాడు: మండలంలో సోమవారం నుంచి స్మార్ట్ కార్డులను పంపిణీ చేయనున్నామని డిప్యూటీ తహసీల్దారు రఫీ సయ్యద్ తెలిపారు. నాలుగు విడతల్లో 12,259 స్మార్ట్‌కార్డులను పంపిణీ చేస్తామన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేత



స్కాలర్‌షిప్ అందుకున్న విద్యార్థులతో బయోస్టాండ్ ఇండియా ప్రతినిధులు

చిట్టమూరు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): 2024-2025 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బయో స్టాండ్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఆదివారం అరవపాళెం ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో 20మంది విద్యార్థులకు రూ.2500 చొప్పున అందజేశారు. ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు బయో స్టాండ్ ఇండియా కంపెనీ సాయం అందించడం పట్ల హెచ్‌ఎం మంజుల కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎస్‌ఎం నర్సింహరెడ్డి, ఫీల్డు ఆఫీసర్ మురళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేనాడు దర్గాలో జెండా స్థాపన

30న గంధోత్సవం



జెండా స్థాపనకు పూజసామగ్రి తీసుకెళ్తున్న నిర్వాహకులు

సూళ్లూరుపేట, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): వేనాడు దర్గాలో ఈనెల 30న గంధోత్సవం నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నారు. గంధోత్సవానికి వారం రోజులు ముందు చేసే జెండా స్థాపన(నిషాన్) కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ముందుగా ముస్లిం మతపెద్దలు దర్గాలో ప్రత్యేక పూజలు చేసి జెండాను ప్రదర్శనగా తీసుకెళ్లి స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు సుదర్శన్ రావు, సర్పంచ్ అన్నపూర్ణ, మాజీ సర్పంచ్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మెల్యే విజయశ్రీ, నెలవల సుబ్రహ్మణ్యంలకు ఆహ్వాన పత్రికలు అందజేస్తున్న వేనాడు గ్రామస్తులు

సూళ్లూరుపేట, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): వేనాడు దర్గాలో ఈనెల 30న నిర్వహించే గంధమహోత్సవానికి రావాలని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యంకు నిర్వాహకులు ఆదివారం ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సుదర్శనరావు, శ్రీరాం మొదలి, వెంకటాద్రి మొదలి, భాస్కర్, మణి మొదలి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

31 నుంచి టీచర్స్ క్రికెట్ లీగ్ పోటీలు



టీషర్ట్‌లను ఆవిష్కరిస్తున్న ప్రగతిసేవాసంస్థ సభ్యులు

గూడూరు అర్బన్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఏఏరెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ఈనెల 31నుంచి సెప్టెంబరు 3వ తేదీ వరకు ప్రగతిసేవా సంస్థ ఆధ్వర్యంలో టీచర్స్ క్రికెట్ లీగ్ పోటీలు నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో క్రికెట్ పోటీలకు సంబంధించి టీషర్ట్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, కరిముల్లా, మురళీసింగ్, బాబర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వరాహస్వామి జయంతి

తిరుమల, ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): తిరుమలలో సోమవారం వరాహస్వామి జయంతి జరుగనుంది. ఇందులో భాగంగా స్వామి ఆలయంలో ఉదయం కలశస్థాపన, కలశపూజ, పుణ్యాహవచనం చేస్తారు. తర్వాత పంచామృతంతో వేదోక్తంగా మూలవర్లకు ఏకాంతంగా అభిషేకం నిర్వహిస్తారు. ఆగమశాస్త్రం ప్రకారం టీటీడీ ఏటా వరాహస్వామి జయంతి నిర్వహిస్తోంది. స్థల పురాణం ప్రకారం తిరుమలలో తొలిపూజ, తొలి నివేదన వరాహస్వామికే చేస్తారు. భక్తులు వరాహస్వామిని దర్శించాక శ్రీవారి ఆలయంలో అడుగుపెట్టడం ఆనవాయితీ.

వెంకయ్య స్వామి ఆరాధనోత్సవం

వెంకటగిరి టౌన్, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి) వల్లివేడు క్రాస్ రోడ్డు వద్ద ఉన్న భగవాన్ వెంకయ్య స్వామి ఆరాధనోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

బాలాయపల్లి: మండలంలోని జయంపు గ్రామంలో వెలసిన భగవాన్ వెంకయ్యస్వామి ఆలయంలో ఆరాధనోత్సవం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదానం చేశారు.

అన్నదానం

గూడూరు అర్బన్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో ఆదివారం శ్రీకృష్ణసేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మహేశ్వరి, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మకు ప్రత్యేక పూజలు



పోలేరమ్మ ప్రతిమకు పూజలు నిర్వహిస్తున్న పురోహితులు

వాకాడు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని బాలిరెడ్డిపాళెం పంచాయతీ మేతగానివాడ ప్రాంత ప్రజల ఇలవేల్పు పోలేరమ్మకు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడు దివి అనంతాచార్యులు అమ్మవారి మూలమూర్తిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. గ్రామస్తులు 58 కలశాలతో విశేష అభిషేకాలు నిర్వహించి అమ్మవారికి హోమాలు జరిపించారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో పొంగళ్లపెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, పసుపు కుంకుమ పంపిణీ చేశారు.

కోటమ్మకు...



కోట, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): గ్రామదేవత కోటమ్మకు ఆదివారం విశేష పూజలు జరిగాయి. అమ్మవారికి పలు అభిషేకాలు చేసి చందన, పుష్పాలంకరణలో ఉంచారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు పాలకమండలి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ముత్యాలమ్మకు...



చిల్లకూరు, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తూర్పు కనుపూరు గ్రామంలో వెలసిన ముత్యాలమ్మకు ఆదివారం పూజలు జరిగాయి. భక్తులు ఆలయం వద్ద పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా నివేదించారు. ప్రత్యేక అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం ఎదుట వున్న త్రిశూలం వద్ద టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

2న అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుచానూరు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): పద్మావతి అమ్మవారి ఆలయంలో వచ్చే నెల 5నుంచి 7వ తేదీ వరకు వార్షిక పవిత్రోత్సవాలు జరగనున్నాయి. ఈ క్రమంలో 2వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆరోజు ఊంజల్‌సేవను రద్దు చేశారు.

శ్రీవారి సర్వదర్శనానికి 8 గంటలు

తిరుమల,ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): వేంకటేశ్వరస్వామి దర్శనానికి 8 గంటల సమయం పడుతోంది. ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్-2లో 11 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్-1లో 4 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

బీజేపీ నేతల బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న దయాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు

నాయుడుపేట, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి రెండోసారి నియమితులైన సందర్భంగా ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. మొదట రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణ పురవీధుల్లో బైక్ ర్యాలీ చేపట్టారు. టీడీపీ నాయకులు పొట్లపూడి రాజేష్ శాలువా, పూలమాలతో దయాకర్‌రెడ్డిని సన్మానించారు. గ్రామదేవత పోలేరమ్మ గుడి వద్ద దయాకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అమరావతి రామయ్య, చిగురాకుల సురేంద్ర, కాంట్రాతి సుందరరావు, సూరిబాబు, కోటేశ్వరరావు, బాను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ - తిరుపతి మధ్య 8 ప్రత్యేక రైళ్లు

తిరుపతి(సెంట్రల్), ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ సందర్భంగా సికింద్రాబాద్ - తిరుపతి మధ్య 8 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నామని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో ఎ.శ్రీధర్ తెలిపారు. డోన్, కడప మార్గంలో రాకపోకలు సాగిస్తాయని పేర్కొన్నారు. సికింద్రాబాదులో సెప్టెంబరు 4వ తేదీ నుంచి ప్రతి గురువారమూ ప్రత్యేక రైలు(07009) బయలుదేరి కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్డు, గద్వాల్, కర్నూల్‌సిటీ, డోన్, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, ఒంటిమిట్ట, రాజంపేట, రేణిగుంట స్టేషన్ల మీదుగా తిరుపతికి మరుసటి రోజు చేరుకుంటుంది. తిరుపతిలో సెప్టెంబరు 5వ తేదీ బయలుదేరి వచ్చిన మార్గంలో ప్రయాణిస్తూ మరుసటి రోజు సికింద్రాబాదుకు చేరుకుంటుంది. ఇలా సెప్టెంబరు 26 తేదీ వరకు రాకపోకలు సాగిస్తాయని తెలిపారు. ఫస్ట్, సెకండ్, థర్డ్ ఏసీలతోపాటు సెకండ్ స్లీపర్, సాధారణ కోచ్‌లు ఉంటాయని పేర్కొన్నారు.

ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్యానికి ప్రాధాన్యం



ట్రాఫిక్ మొబైల్ అంబ్రెల్లాలను ప్రారంభిస్తున్న ఎస్పీ హర్షవర్ధనరాజు

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎస్పీ హర్షవర్ధన రాజు పేర్కొన్నారు. పోలీసు పరేడ్ గ్రౌండులో ఆదివారం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ మొబైల్ అంబ్రెల్లాలను ఆయన ప్రారంభించారు. నడిరోడ్డుపై నిలబడి ఎండ, వాన, దుమ్ము, ధూళితో అనారోగ్యం పాలవుతున్న ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తనపల్లి, ఆర్సీపురం జంక్షన్, వార్త క్రాస్, మ్యాంగో మార్కెట్, గరుడ సర్కిల్ తదితర 20 ప్రాంతాల్లో ఈ మొబైల్ అంబ్రెల్లాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రామకృష్ణమాచారి, ప్రసాద్, సీఐలు సంజీవ్‌కుమార్, భాస్కర నాయక్, సుబ్బరామిరెడ్డి, ఎస్‌ఐలు విజయలక్ష్మి, బాలాజీ పాల్గొన్నారు.

డీఎస్సీ ఫలితాల్లో శివకుమార్ ప్రతిభ



బుచ్చినాయుడుకండ్రిగ, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని జీఎన్ కండ్రిగకు చెందిన శివకుమార్ డీఎస్సీ ఫలితాల్లో ఐదు ఉద్యోగాలకు అర్హత సాధించారు. ఎస్జీటీలో 24వ ర్యాంకు, ఎస్ఏ తెలుగులో 34వ ర్యాంకు, ఎస్ఏ సోషల్ 67వ ర్యాంకు, టీజీటీ సోషల్ 77వ ర్యాంకు, టీజీటీ తెలుగులో 310వ ర్యాంకు సాధించారు. రైతు కుటుంబంలో పుట్టి డీఎస్సీల్లో సత్తా చాటడంపై మండలంలో పలువురు శివకుమార్‌ను అభినందిస్తున్నారు.

డీఎస్సీలో పేదింట వరించిన విజయం



విజయ్

సత్యవేడు, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో మండలంలోని కొత్తమారికుప్పం పంచాయతీ నీలితొట్టి కండ్రిగకు చెందిన ఎస్.విజయ్ రెండు పోస్టులకు అర్హత సాధించాడు. మునికృష్ణయ్య, కుమారి దంపతుల కుమారుడు విజయ్... స్కూల్ అసిస్టెంట్ తెలుగు విభాగంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రథమ ర్యాంకుతో పాటు, టీజీటీ (తెలుగు) జోన్ - 4 విభాగంలో 4వ ర్యాంకు సాధించాడు. పాఠశాల విద్యనుంచే చదువులో చురుకైన విద్యార్థిగా రాణిస్తూ 2015 టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో 9.3/10 సాధించాడు. అప్పటి, ప్రస్తుత సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అవార్డు అందుకున్నాడు. తెలుగు భాష మీద ఉన్న మక్కువతో ఎస్వీ ఓరియంటల్ కళాశాలలో బీఏఎల్ (తెలుగు), ప్రీ డిగ్రీ, డిగ్రీ కోర్సుల్లో ఐదు సంవత్సరాల విద్యను అభ్యసించాడు. ఎల్‌పీసెట్ 2020 ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 11వ ర్యాంకు సాధించి కుప్పం ద్రవిడ యూనివర్శిటీలో పండిట్ ట్రైనింగ్ పూర్తి చేశాడు. 2024లో నిర్వహించిన టెట్ (తెలుగు)లో 129/150 మార్కులు సాధించి జిల్లా స్థాయి మొదటి ర్యాంకు సాధించాడు.

సేవలపై దిశానిర్దేశం

శ్రీకాళహస్తి, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): పుటపర్తిలో శ్రీసత్యసాయి 100వ జయంతి వేడుకల్లో చేపట్టాల్సిన సేవలపై ఆదివారం పలువురు దిశానిర్దేశం చేశారు. పట్టణంలోని ముత్యాలమ్మ గుడివీధిలో ఉన్న సాయిబాబా మందిరంలో ఆదివారం తిరుపతి జిల్లాలోని సాయి సేవకులకు జిల్లా స్థాయి సేవా దళ్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం నిర్వహించారు. సేవా దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుండూరు సురేంద్ర, రాష్ట్ర సేవా కోఆర్డినేటర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ప్రశాంతి నిలయానికి జయంతి వేడుకల సందర్భంగా వచ్చే భక్తులకు ఏ విధమైన సేవలందించాలి అనే దానిపై వివరించారు. విశ్వనాథరెడ్డి, స్నేహలత, అమర్‌నాథ్, పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు వినాయక విగ్రహాల పంపిణీకి ఏర్పాట్లు

తిరుపతి, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి) : జాతీయ టూరిజం మాజీ బోర్డు డైరెక్టర్ సురేంద్రకుమార్‌రెడ్డి తిరుపతి, శ్రీకాళహస్తి, వెంకటగిరి నియోజకవర్గాల్లోని పల్లెల్లో ముందుగా పేర్లు నమోదు చేసుకున్న వారికి మంగళం బొమ్మల క్వార్టర్స్ వద్ద సోమవారం 960 పెద్ద వినాయక విగ్రహాల పంపిణీకి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 నుంచి వెయ్యి విగ్రహాలు ఇచ్చే శక్తిని స్వామి అనుగ్రహించారన్నారు. 6 నుంచి 12 అడుగుల వరకు సిద్ధమైన విగ్రహాలు వినాయక ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా అవసరమైన గ్రామాలకు అందజేస్తుంటానన్నారు.

పుత్తూరు వార్తలు

మురుగునీటి ప్రవాహానికి అడ్డుకట్ట

ఇబ్బందుల్లో పూడి హరిజనవాడవాసులు



కాలువకు అడ్డుగా నిర్మించిన ప్రహరీ

పుత్తూరు అర్బన్, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని పూడి హరిజనవాడలో ప్రజలు ముక్కులు మూసుకుని జీవనం సాగిస్తున్నారు. హరిజనవాడలో 70 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. కాగా, మురుగునీరు పోవడానికి కాలువలు ఏర్పాటు చేశారు. కాలువల నుంచి ఊరికి వెలుపల ఉన్న పొలంలోకి మురుగు చేరుతోంది. ప్రస్తుతం ఆ భూమికి చెందిన వ్యక్తి మురుగునీటిని తమ పొలంలోకి రాకుండా కాలువకు అడ్డుగా గోడ నిర్మించారు. ఫలితంగా కాలువల్లో మురుగు పొంగి రహదారులపై ప్రవహిస్తోంది. సమస్యపై ఎంపీడీవో, తహసీల్దార్ ఉమ్మడిగా వచ్చి పరిశీలించారు. కానీ ఎటూ తేల్చక వదిలేశారు. సదరు భూ యజమాని ప్రభుత్వ భూమిని ఆక్రమించారని హరిజనవాడ ప్రజలు చెబుతున్నారు. ప్రజలు ఇబ్బందులు తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ చర్యలకు పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం లేదు. ఉన్నతాధికారులు స్పందించాల్సి ఉంది.

నేత్రపర్వం... కృష్ణ భగవానుడి పరిణయం

పుత్తూరు టౌన్, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ పరిధిలోని ముద్దు కృష్ణాపురంలో కొలువై ఉన్న రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం కృష్ణ భగవానుడి పరిణయం నేత్రపర్వంగా సాగింది. ఉదయం విఘ్నేశ్వర పూజ, కలశ స్థాపన చేసి, హోమం అనంతరం కల్యాణోత్సవం జరిగింది. మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు.

బహుళ ప్రయోజనకారి యోగా థెరపీ

పుత్తూరు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): శరీరానికి యోగా థెరపీ కల్పవృక్షమని ప్రముఖ యోగా థెరపిస్టు రేణుక అభివర్ణించారు. పుత్తూరు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... దీర్ఘకాలిక రోగాలను యోగా థెరపీతో నయం చేయవచ్చన్నారు. రక్తపోటు, మానసిక రుగ్మతలను తగ్గించుకునే ఆసనాలను వేసి చూపించారు. డాక్టర్లు శ్రీనివాసులురెడ్డి, రవిరాజు, కెఎల్ఎన్‌మూర్తి, మాధవనాయుడు, గుణశేఖర్‌రెడ్డి, రఫిఅహమ్మద్, టి.వి.రమేష్ పాల్గొన్నారు.

కేంద్రమంత్రికి సాదర స్వాగతం



పుత్తూరు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): జిల్లాకు విచ్చేసిన కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మకు మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషిధరాజు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్‌రాజు ఆధ్వర్యంలో క్షత్రియ సంఘం నాయకులు సాదరంగా స్వాగతం పలికారు. తిరుపతిలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమానికి కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, భూపతిరాజు విచ్చేశారు. ఈ సందర్భంగా పుత్తూరు - చిత్తూరు రహదారి అధ్వానంగా ఉందని, రేణిగుంట - కోడూరు మధ్య జాతీయరహదారిని విస్తరించాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్.యువరాజు, డాక్టర్ రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

వడమాలపేట,ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని కదిరిమంగళం బైపాస్ రోడ్డు వద్ద కారు, మోటర్ సైకిల్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వడమాలపేట ఆది ఆంధ్రవాడకు చెందిన వేణుగోపాల్, అలేఖ్య దంపతులు మోటర్ సైకిల్‌పై శనివారం రాత్రి స్వగ్రామానికి వస్తూ కదిరిమంగళం బైపాస్ రోడ్డు దాటుతుండగా చెన్నై నుంచి తిరుపతికి వెళ్తున్న కారు ఢీకొనింది. ప్రమాదంలో బైక్ నుజ్జునుజ్జు కాగా వేనుగోపాల్, అలేఖ్యకు కాళ్లు విరిగాయి. స్థానికుల సమాచారంతో 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని తిరుపతిలోని ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ధర్మారెడ్డి చెప్పారు.

అర్హులందరికీ స్మార్ట్ రేషన్‌కార్డులు



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

వడమాలపేట, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మండలంలో క్యూఆర్ కోడ్ ఆధారిత రేషన్ కార్డులను అర్హులందరికీ అందిస్తామని తహసీల్దార్ జరీనా చెప్పారు. ఆదివారం రేషన్ డీలర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... మండలంలో 35 చౌకదుకాణాల పరిధిలో 9,611 కార్డుదారులు ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం 9,506 స్మార్టుకార్డులు వచ్చాయన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు రోజుల్లో స్మార్ట్‌కార్డులు అందజేయాలని చెప్పారు.

వైద్య శిబిరానికి స్పందన



వడమాలపేట,ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని సీతారామపురంలో నిర్వహించినట వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పుత్తూరు ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్, మాధురి రెమిడీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో 175 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 37 మందిని కంటి శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. వాకర్స్ అసోసియేషన్ నాయకులు కోనేటి రవిరాజు, బాబు నాయుడు, రామ్మోహన్ వర్మ, చంద్రబాబు, గ్రామపెద్దలు గోపాల్ నాయుడు, మునికృష్ణ, రంగయ్య, మాధురి హాస్పిటల్ ఛైర్మన్ ఎం.గాంధీ, మంజునాథ్, వాసన్ ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్లు వెంకటేష్, బాలకృష్ణ, అఖిల భారత క్షత్రియ సంఘం సభ్యులు సుందర కుమార్ రాజు, సుకుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

కేవీబీపురం, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): ఈనెల 27న జరగనున్న వినాయకచవితి వేడుకల్లో భాగంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసే మండపాలకు, అందులో ప్రతిష్ఠించే ప్రతిమలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ నరేష్ చెప్పారు. శాంతిభద్రతలకు ఆటంకం కలిగించకుండా వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు.

రాజీవ్‌నగర్‌లో ఆక్రమణల తొలగింపు



రాజీవ్‌నగర్‌నగర్‌లో ఎక్స్‌కవేటర్ సాయంతో ఆక్రమణల తొలగింపు - కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న రెవెన్యూ, పోలీసు అధికారులు

శ్రీకాళహస్తి, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): పట్టణ సమీపంలోని రాజీవ్‌నగర్‌కాలనీలో ఆదివారం ఆక్రమణలను తొలగించారు. గత వైసీపీ పాలనలో రాజీవ్‌నగర్‌లో పెద్దఎత్తున ఆక్రమణలు జరగడంతో స్థానికులు గగ్గోలు పెట్టిన విషయం తెలిసిందే. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా రాజీవ్‌నగర్ ప్రజలు తమ ప్రాంతంలో ఆక్రమణలు తొలగించాలని మొర పెట్టుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గత ఏడాది జూన్‌లో రాజీవ్‌నగర్ ప్రధాన రహదారిపై ఉన్న సుమారు 130 అక్రమ నిర్మాణాలను అధికారులు తొలగించారు. కాలనీలో అక్రమాలను గుర్తించేందుకు గత యేడాది సెప్టెంబరులో 63 బృందాలను ప్రత్యేకంగా నియమించి సమగ్ర సర్వే నిర్వహించారు. లబ్ధిదారుల నుంచి వివరాలను సేకరించి విచారణ సాగించారు. ఈ క్రమంలో రాజీవ్‌నగర్‌లో కబ్జాల వివరాలను నిర్ధారించుకున్నారు. ఆదివారం రెవెన్యూ, పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఎక్స్‌కవేటర్ల సాయంతో సుమారు 40 అక్రమ నిర్మాణాలను తొలగించారు.

యువతకు సాధికారత కల్పనే కేంద్రప్రభుత్వ ధ్యేయం

- ఎంపీ డాక్టర్ హేమాంగ్ జోషి



ప్రొఫెసర్లు, విద్యార్థులతో గుజరాత్ ఎంపీ డాక్టర్ హేమాంగ్ జోషి

ఏర్పేడు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): యువతకు సాధికారత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిందని వడోదర ఎంపీ డాక్టర్ హేమాంగ్ జోషి చెప్పారు. తిరుపతి ఐఐటీని ఆదివారం ఆయన సందర్శించారు. ఐఐటీలో హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగం, నీతి బోధ - పాలసీ క్లబ్ సహకారంతో 'ప్రజాస్వామ్యాన్ని అర్థం చేసుకోవడం విధానాలు, రాజకీయాలు, పాలనపై ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లక్ష మంది రాజకీయేతర వ్యక్తులను దేశనిర్మాణంలో అనుసంధానం చేయడానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు. రాజకీయ నేపథ్యం లేకపోయినా యువతను దేశనిర్మాణంలో చేర్చే కేంద్ర ప్రభుత్వ పథకాన్ని అనుసరించి ఎంపీగా మారిన తన ప్రయాణాన్ని, అనుభవాల్ని ఆయన విద్యార్థులతో పంచుకున్నారు. సామాజికంగా బలమైన పరిష్కారాలను దృష్టిలో పెట్టుకుని పాలసీ రూపొందిచాలని సూచించారు. విద్య, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ, సాంస్కృతిక భారతదేశ నిర్మాణంపై చర్చించారు. విద్యార్థులు వ్యవస్థాపక మార్పు తీసుకురావడానికి ప్రేరణ పొందాలని సూచించారు. 2024 వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించడానికి ప్రజావిధానంలో యువత అవసరాన్ని ఆయన నొక్కివక్కాణించారు. ప్రొఫెసర్ శశిధర్ గుమ్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

చేతిబోరుకు మరమ్మతులు చేపట్టండి



బుచ్చినాయుడుకండ్రిగ, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాటూరు అరుంధతీయవాడ, గిరిజన కాలనీలో చేతిబోరుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అరుంధతీయవాడ, గిరిజన కాలనీకి ట్యాంకు ద్వారా నీటిని అందిస్తున్నారు. కరెంటు లేని సమయంలో నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కాలనీలో ఉన్న చేతి బోరు మరమ్మతులకు గురై సంవత్సకాలం పాటు కావస్తున్న ఇప్పటి వరకు మరమ్మతులు చేపట్టకపోవడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి చేతిబోరుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

వెంకయ్యస్వామి ఆరాధనోత్సవం

పిచ్చాటూరు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో ఆదివారం వెంకయ్య స్వామి ఆరాధన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి వివధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. రాత్రి పలు భజన బృందాల ఆధ్వర్యంలో కోలాటాలు, పండరి భజనలు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో కార్మికుడికి గాయాలు

శీకాళహస్తి, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. పట్టణ శివార్లలోని కాగితాల అరుంధతివాడలో ఆదివారం మాతమ్మ కొలుపు సందర్భంగా అగ్నిగుండ మహోత్సవం జరిగింది. అందులోభాగంగా బంధువుల ఇంటికి వచ్చి వెళ్లేందుకు అరుంధతివాడ వద్ద పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారిని దాటుతుండగా గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. దీంతో తీవ్రంగా గాయపడిన శంకర్‌ను స్థానికులు చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ఆస్పత్రికి తరలించారు.

రక్తదానం చేయండి

తిరుపతి(కల్చరల్), ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి) : రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎస్వీయూ వీసీ అప్పారావు అన్నారు. స్థానిక హరేరామ హరేకృష్ణ రోడ్డులోని బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రక్తదాన శిబిరాల ద్వారా లక్ష యూనిట్ల రక్తం సేకరించాలనే సంకల్పం గొప్పదని తెలిపారు. స్విమ్స్ వైద్యులు డాక్టర్ సురేష్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కమాండెంట్ డీకేఎస్‌రాజు, ఎస్వీఆర్ బ్లడ్ బ్యాంకు తిరుపతి ఇన్‌చార్జి జోత్స్న బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధి బీకే రాధ మాట్లాడారు.

కేంద్రమంత్రులకు ఘనస్వాగతం



కేంద్ర మంత్రులు శ్రీనివాసరాజు, కిషన్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న బీజేపీ నాయకులు

శ్రీకాళహస్తి/ రేణిగుంట, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): తిరుపతికి విచ్చేసిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తిరుపతి విమానా శ్రయానికి చేరుకున్నారు. వారికి తిరుపతి జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ స్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాల్లో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షు రాలు నిషిధరాజు, నాయకులు కండ్రిగ ఉమ, బాలాజి, నరేష్, కొండేటిగోపాల్ జల్లి మధుసూదన్, బి.డి. బాలాజి, రాజారాయల్, రమణా రెడ్డి, ఆనంద్, వేణుగోపాల్, రాము తదితరులున్నారు.

భక్తజన సంద్రం... ముక్కంటి ఆలయం



శ్రీకాళహస్తి, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): ముక్కంటి ఆలయం ఆదివారం భక్తజనసంద్రంగా మారింది. వారాంతపు సెలవు కావడంతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. సుమారు 24వేలమంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. రూ.500 అంతరాలయ దర్శనం 530 మంది, రూ.200 శీఘ్ర దర్శనం టిక్కెట్ల ద్వారా 1,744, రూ.50ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా 2,091మంది భక్తులు దర్శించుకున్నారు. ఇక రూ.500 రాహుకేతు టిక్కెట్ల ద్వారా 2,415మంది, రూ.750 టిక్కెట్ల ద్వారా 948, రూ.1,500 టిక్కెట్ల ద్వారా 239, రూ.2,500 టిక్కెట్ల ద్వారా 240, రూ.5వేలు టిక్కెట్ల ద్వారా 64మంది భక్తులు పూజలు చేయించుకున్నారు. ఇక ఐదు రకాల ప్రసాదాలు కలిపి 18,375 అమ్ముడైనట్లు అధికారులు తెలిపారు.

కృష్ణాష్టమి ఉత్సవాలు

పిచ్చాటూరు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోవర్ధనగిరి లోని కృష్ణ భజన మందిరంలో కృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. 8 రోజుల పాటు గ్రామస్తులు స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం గోపూజ, సాయంత్రం స్వామివారి కల్యాణోత్సవం కమనీయంగా సాగింది. రాత్రి రాధా, రుక్మిణీ సమేత శ్రీకృష్ణుడి ఊరేగింపు నేత్రపర్వంగా సాగింది.

మానసికోల్లాసంతో సంపూర్ణ ఆరోగ్యం



దుప్పట్లు పంపిణీ చేస్తున్న కండ్రిగ ఉమ

ఏర్పేడు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మానసికోల్లాసంతో జీవించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని బీజేపీ సీనియర్ నాయకురాలు కండ్రిగ ఉమ అన్నారు. మండంలోని నాగంపల్లి సమీపంలో ఉన్న డేవిడ్‌రీస్ లెప్రసీ ఆస్పత్రిలో లవ్ ఇన్ యాక్షన్ ట్రస్టు ఆధ్వర్యంలో బాధితులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డేవిడ్ లెప్రసీ ఆస్పత్రిలో ప్రతి రెండు నెలలకోసారి ఆటపాటలు, ఆరోగ్య అలవాట్లు, క్రమశిక్షణ, క్రమం తప్పకుండా మందులు వాడటంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దీంతో విద్యార్థుల్లో మనోధైర్యం కలిగి జీవితంపై ఆశలు చిగురిస్తున్నాయని చెప్పారు. అనంతరం విద్యార్థులకు నైతిక విలువలు పెంపొందించే కథలను వినిపించారు. అనంతరం పౌష్టికాహారాన్ని అందించారు. విద్యార్థులతో పాటు అక్కడ ఉన్న రోగులకు దుస్తులు, టవళ్లు, దుప్పట్లు అందించారు. సుమారు 160మంది ప్రత్యేకమైన పిల్లలు ఈ సహాయాన్ని అందుకున్నట్లు తెలిపారు.

శ్రీకాళహస్తీశ్వరుడి సేవలో ఏపీ హైకోర్టు జడ్జి



దర్శనానంతరం జడ్జి లక్ష్మణరావు

శ్రీకాళహస్తి, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుడిని ఆదివారం ఏపీ హైకోర్టు జడ్జి జస్టిస్ లక్ష్మణరావు కుటుంబ సమేతంగా, రామేశ్వరం ఎమ్మెల్యే ఖాదర్ బాషా అలియాస్ ముత్తు రామలింగస్ వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేదపండితులు వారిని మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద ఆశీర్వదించి స్వామిఅమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

కోలా ఆనంద్‌కు సన్మానం



శ్రీకాళహస్తి, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కోలా ఆనంద్ ఎన్నికైన సందర్భంగా ఆదివారం ఆయన నివాసం వద్ద బలిజ సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కోలాఆనంద్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. సిద్దులగారి ప్రసాద్, ఉప్పు కృష్ణయ్య, పి.కృష్ణమూర్తి, జి.సుబ్బారావు, నరేంద్రబాబు, ఎస్.రమేష్, గిరిధర్, మునిసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ



శ్రీకాళహస్తి, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మానవ సేవే మాధవ సేవ అని ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని నగరి వీధిలో హెల్పింగ్‌హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక ప్రతిభావంతులు, వృద్ధులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ సేవా కార్యక్రమాల్లో తాను కూడా భాగస్వామి అవుతానన్నారు. సంస్థ అధ్యక్షుడు మునీర్‌బాషా, సభ్యులు రాజేశ్వరరావు, రమేష్‌బాబు, కిషోర్, హరినాథ్‌నాయుడు, బాబాఫరీద్, గాంధీ, కంఠా ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ

వరదయ్యపాళెం, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని శ్రీసిటీ ఎస్ఐ అరుణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. శ్రీసిటీ హైటెక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాచకండ్రిగలో ఆదివారం సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణించే వాహనదారులకు, లైసెన్స్ లేని వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని సూచించారు.

బీసీ హాస్టల్ తనిఖీ

రేణిగుంట ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బీసీ హాస్టల్‌ను ఎమ్మెల్యే సుధీర్ తల్లి బృందమ్మ టీడీపీ నాయకులతో కలిసి తనిఖీ చేశారు. ఆదివారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయ సమీపంలోని బీసీ వసతిగృహ వంట గదిలో వండిన వంటలను రుచి చూసి హాస్టల్ వార్డెన్‌పై అసహనం వ్యక్తం చేశారు. మీ పిల్లలకైతే ఇలా వండి పెడతారా నిలదీశారు. ప్రభుత్వ మెనూను అందజేయాలని సూచించారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, నాయకులు కన్నన్‌రెడ్డి, రవి, బాబు, మేరీ, దినేష్, జయ తదితరులు పాల్గొన్నారు.